విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 28, మే 2023

ఉద్యోగుల సమస్యల పరిష్కారమెప్పుడు..?

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు

విశాలాంధ్ర - నంద్యాల : నమ్మి అధికారమిచ్చిన ఉద్యోగ సమస్యల పరిష్కారమెప్పుడని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉద్యోగుల సమస్యల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆందోళనల్లో భాగంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏపిజిఈఏ జిల్లా సంఘం నిరాహార దీక్షా కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా సీపీఐ తమ మద్దతు ప్రకటిస్తూ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీపీఐ పార్టీ వారికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని పేర్కొన్నారు. పరిశీలకుడిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి బాబాసాహెబ్ మాట్లాడుతూ పాదయాత్ర హామీలు అమలు చేయకపోవడం మోసమేనన్నారు. సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి లేదని, నాలుగేళ్లలో ఒక్క ప్రధాన సమస్యా పరిష్కారం చేయకుండా ఐఆర్ కంటే తక్కువ ఫిట్మెంట్ ఇచ్చి ఉద్యోగ వ్యతిరేక ప్రభుత్వంగా అప్రతిష్ట మూటగట్టుకున్నారని ఆరోపించారు. సి.పి.యస్ రద్దు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్దీకరణ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కనీస వేతనం, పి.ఆర్.సి బకాయిలు, 12వ పి.ఆర్.సి అమలు వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దిన్, నంద్యాల జిల్లా అధ్యక్షులు నరసింహులు, జిల్లా కార్యదర్శి కె. నాగేంద్రప్ప, జిల్లా సహాధ్యక్షులు గిరి శంకర్ రెడ్డి, జిల్లా కోశాధికారి యం.శ్రీనివాస రావులు జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్. ప్రభావతి, తాలూకా అధ్యక్షురాలు ఎ.లక్ష్మి దేవమ్మ, మహిళా ఉద్యోగినులు, నంద్యాల తాలూకా కార్యదర్శి గౌస్ కోశాధికారి పి.వి.చక్రధర్ , పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రమేష్, గౌస్ లతో పాటు రెవెన్యూ శాఖ ఉద్యోగులు,జిల్లా పరిషత్, ఎస్సీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ ఉద్యోగులు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ఉద్యోగులు, ఆర్ అండ్ బి శాఖ ఉద్యోగులు, ఎన్ఎంఆర్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సురేష్, లెక్చరర్లు, గ్రామ వార్డు సచివాలయ శాఖ ఉద్యోగులు పాల్గొని రిలే నిరాహార దీక్షను విజయవంతం చేశారు.

మెరుగైన మార్కెట్ సౌకర్యం

విశాలాంధ్ర - నంద్యాల : మెప్మా అర్బన్ మార్కెట్ తో మెరుగైన మార్కెట్ సౌకర్యం కలిగి ఉంటుందని నంద్యాల మునిసిపల్ చైర్ పర్సన్ షేక్ మాబున్నిసా పేర్కొన్నారు. శనివారం మెప్మా వారి ఆధ్వర్యములో నంద్యాల మునిసిపల్ కార్యాలయ ఆవరణ నందు మహిళ సంఘాల సభ్యులు తయారు చేసే ఉత్పత్తి ప్రదర్శన, కొనుగోలు కొరకు మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్స్ ను చైర్ పర్సన్ షేక్ మాబున్నిసా, వైస్ చైర్మన్ పాంశావలి, ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగ శివలీల,కమిషనర్ రవిచంద్రరెడ్డిచే ప్రారంభించి, తదనంతరం స్టాల్స్ సందర్శించి సభ్యులతో వారి వ్యాపార వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ షేక్ మాబున్నిసా మాట్లాడుతూ నంద్యాల జిల్లా యందు ప్రథమంగా నంద్యాల పురపాలక సంఘము నందు మెప్మా వారి మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్స్ ఏర్పాటు చేయడం చాలా హర్షించదగ్గ విషయమని, జగనన్న ప్రభుత్వంలో మహిళలకు వారి జీవనోపాదుల అభివృద్ధి కొరకు బ్యాంకుల ద్వారా పట్టణము నందు తక్కువ వడ్డీకి అధిక ఋణము ఇప్పిస్తూ మహిళ సాధికారత కొరకు తోడ్పాటు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రెండు నెలలకోసారి ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయడం ద్వారా వారి ఉత్పత్తులకు మార్కెట్ నందు మంచి డిమాండ్ కల్పించడంతో వారి ఆదాయం పెరుగుతుందన్నారు. కౌన్సిల్ సభ్యులు,మెప్మా అధికారులు జీలాన్ బాషా, భాస్కర్ రెడ్డి, సుజాత, సాగర్ నాగరాణి హిమబిందు, సరళాదేవి, శోభ, పట్టణ సమాఖ్య ప్రతినిధులు, ఆర్ పిలు పాల్గొన్నారు.

గడపగడపలో కాటసానికి ఎదురు దెబ్బ

విశాలాంధ్ర - పాణ్యం : మండల పరిధిలోని భూపానపాడు లో గడపగడప కార్యక్రమంలో గ్రామస్తులు మా సమస్యలు తీర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేసి గడపగడపకు మా ఇంటికి రావద్దని ప్రజలు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ని నిలదీశారు. కాలనీలో సర్పంచ్ ఎన్నికల అప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో కాలనీలోకి రావొద్దు అంటూ అడ్డుకున్న మహిళలు. నిరసన వీడియోలను తీస్తున్న యువకుల మొబైల్లను లాక్కున్న పోలీసులు,ఎమ్మెల్యే అనుచర వర్గం. యువకులు పోలీసు లు ఎమ్మెల్యే అనుచరుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. చాలా ఏళ్లుగా కాలనీలో సమస్యలను ఎమ్మెల్యేగా ఏం చేశారంటూ కాటసాని రాంభూపాల్ రెడ్డిని నిలదీసిన మహిళలు. గ్రామంలో వైసీపీ నాయకులు చెప్పిన వారికి పథకాలు వచ్చే విధంగా చేస్తున్నారని గ్రామ ప్రజలు కాటసానికి తెలియజేశారు. మా గ్రామంలో వైసీపీ నాయకులు చేస్తున్న అరాచకాలను మీరు తెలుసుకొని వాటిని అరికట్టాలన్నారు.వాలంటీర్లు వాళ్ళు అనుకున్న వారికి పథకాలు వచ్చే విధంగా చేస్తున్నారని కాటసాని దృష్టికి తీసుకువచ్చారు. మాకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, సిసి రోడ్లు వేయించాలని ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. మీ సమస్యలన్నింటిని పరిష్కరిస్తారని ఎమ్మెల్యే కాటసాని మహిళలకు హామీ ఇవ్వడంతో శాంతించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర- నందికొట్కూరు : పట్టణంలోని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నేడు ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి 15వ వార్డ్ కౌన్సిలర్ కృష్ణవేణి అమ్మ ఆధ్వర్యంలో కర్నూల్ శాంతిరాం లేజర్ కంటి వైద్యశాల వారు ఉచితంగా కంటి వైద్య చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని నందికొట్కూరు నియోజవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలోని తరిగోపుల గ్రామంలో జిల్లాస్థాయి ఓపెన్ కబడ్డీ పోటీలు నంద్యాల దయాసిస్ పరిశుద్ధ యోహాను ప్రార్థన మందిరము సి ఎస్ ఐ తొమ్మిదో వార్షికోత్సవ సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు సిఎస్ఐ సంఘ పెద్దలు తెలిపారు. కబడ్డీ పోటీలను ఈనెల 30, 31 తేదీలలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కబడ్డీ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 20000, రెండో బహుమతి 15000, మూడో బహుమతి 10000 ,నాలుగో బహుమతి 5000, వేలు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ బహుమతులను దాతల సహకారంతో సిఎస్ఐ సంఘ పెద్దలు గెలుపొందిన క్రీడాకారులకు అందజేయడం జరుగుతుందని వారన్నారు. పోటీలలో పాల్గొనే వారు ఈనెల 29 సాయంత్రం ఐదు గంటల లోపల ఎంట్రీ ఫీజు 300 రూపాయలు చెల్లించి జట్ల పేర్లు నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. కబడ్డీ క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

వృద్ధురాలికి రెడ్ క్రాస్ చేయూత

విశాలాంధ్ర - వెలుగోడు : గుడిసె అగ్నిప్రమాదం లో కాలి నిరాశ్రయులైన జైనబీ అనే వృద్ధురాలిని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు చేయూతనిచ్చి ఆదుకున్నారు. వెలుగోడు పట్టణంలో ని దాసరి పేటకు చెందిన జైనబీ గుడిసె కాలి సర్వం కోల్పోయింది. దింతో పట్టణానికి చెందిన రెడ్ క్రాస్ సొసైటీ వారు స్పందించి శనివారం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు చేతుల మీదుగా వంట పాత్రలు, నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు దస్తగిరి, మునిరుద్దీన్ , సభ్యులు రాజు నాయక్, అమీర్, నాగశేషులు,చాంద్ బాషా, సలీమ్ ,అమీరుద్దీన్, రమణ పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - అవుకు : స్వర్గీయ శాసనమండలి సభ్యులు చల్లా భగీరథ్ రెడ్డి జయంతి సందర్భంగా ఆదివారం అవుకులో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చల్ల భగీరథ్ రెడ్డి 47 వ జయంతి వేడుకల సందర్భంగా అవుకు ప్రభుత్వ ఆసుపత్రి నందు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని మండలంలోని చల్లా అభిమానులు, వైసిపి కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.తన మామ స్వర్గీయ శాసనమండలి సభ్యులు చల్లా రామకృష్ణారెడ్డి , తన భర్త స్వర్గీయ ఎమ్మెల్సీ చల్లా భగీరథ్ రెడ్డిలు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో సహకరించారని అన్నారు. అవుకు పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న వారి ఆశయాన్ని నెరవేర్చడానికి ప్రజలందరి సహకారం కావాలి అని అన్నారు. అలాగే పుట్టినరోజును పురస్కరించుకొని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో యువత కోసం క్రికెట్ పోటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి బహుమతిగా 6000 రూపాయలు, రెండవ బహుమతిగా 4000 రూపాయలు, మూడో బహుమతిగా మూడు వేల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా విక్రాంత్ రెడ్డి, చల్లా చరణ్ రెడ్డి, చల్లా చైతన్య రెడ్డి లు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదానికి దగ్ధమైన మారుతి వాహనం

విశాలాంధ్ర - బనగానపల్లి : బనగానపల్లె మండలం పరిధిలోని

కాపురుపల్లి,మిట్టపల్లి గ్రామాల మధ్యలో మారుతి వ్యాన్ అగ్ని ప్రమాదానికి గురై కాలి బూడిదయింది. అందులో ప్రయాణిస్తున్న ఆరుగురు వ్యక్తులు క్షేమంగా బయటపడ్డారు. కొత్తపేట గ్రామానికి చెందిన శివ కుటుంబ కర్నూలు పట్టణంలో స్థిరపడింది. నాలుగు రోజుల క్రితం కొత్తపేట గ్రామంలో చౌడేశ్వరి దేవి తిరుణాల జరుగుతుండగా కర్నూల్ నుంచి శివ కుటుంబం స్వగ్రామం కొత్తపేట గ్రామం చేరుకోవడం జరిగింది. శనివారం మధ్యాహ్నం కర్నూలుకు బయలుదేరగా కాపురపల్లి దాటిన తర్వాత రోడ్డు పక్కన కాపురపలి గ్రామానికి చెందిన రైతు మొక్కజొన్న పంట మిషన్ పట్టడంతొ పొట్టు రోడ్డుపై పడడం జరిగింది. మారుతి వ్యాన్ దాటుకొని వెళుతుండగా పొట్టు ఇరుక్కుపోయి మారుతి వ్యాన్ ఆగిపోవడం జరిగింది. శివ కిందికి దిగి వాటిని తీస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో కుటుంబ సభ్యులు ఐదు మంది వ్యాన్ లో నుంచి కిందికి దిగి ప్రాణాలు కాపాడుకున్నారు. వ్యాన్ తోపాటు బ్యాగ్ లో ఉంచిన నాలుగు తులాలు బంగారం అగ్నికి ఆహుతి అయిందని వారు వాపోయారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నరు.

నాలుగు సంవత్సరాలకే అభివృద్ధి చేశాం

ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథరెడ్డి

విశాలాంధ్ర - ప్యాపిలి : గత 70 సంవత్సరాల నుంచి జరగని అభివృద్ధి కేవలం నాలుగు సంవత్సరాలకే మారుమూల గ్రామాలకు రోడ్ల సౌకర్యాలు కల్పించామని అంతేకాకుండా డోన్ నియోజకవర్గనిమంచి అభివృద్ధి చేసి చూపించామని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన జలదుర్గం గ్రామానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రెండు కోట్ల తో జలదుర్గము నుండి డోన్ కు రహదారికి ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. అనంతరం మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు మంత్రి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం కోటి 50 లక్షలతో గోపాల్ నగరం నుండి ఊటకొండకు ఏర్పాటు చేసిన బీటీ రోడ్డును ఆయన ప్రారంభించారు.ఆ రోడ్డు నందు పాదయాత్ర చేశారు. అనంతరం పూటకొండ గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ డోన్ నియోజకవర్గానికి శాశ్వతంగా తాగునీటి సమస్య లేకుండా చేయడానికే రూ.300 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుని యుద్ధప్రాతిపదికన మొదటి ఫేజ్ పనులు సాగుతున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. తొలుత బేతంచెర్ల వాసులకు, తర్వాత దశలవారీగా డోన్, ప్యాపిలీ మండలాలకు కూడా వాట్ గ్రిడ్ ద్వారా ఇంటింటికి త్రాగు నీరు అందిస్తామని మంత్రి పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఇల్ల పట్టాలు ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకుపోగ వెంటనే ఆయన స్పందించి తాసిల్దార్ కు సమస్య తలెత్తకుండా చూడాలని ఆయన అన్నారు. డోన్ వ్యాప్తంగా 68 చెరువుల అభివృద్ధి కోసం రూ.300 కోట్లు వెచ్చించుతున్నట్లు మంత్రి బుగ్గన వెల్లడించారు. గోరుకల్లు నుంచి మొత్తం నియోజకవర్గానికి ఇంటింటికి తాగునీరివ్వడానికే వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును రూ.330 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. నీటిని శుద్ధి చేసి, సరఫరా చేసేందుకోసం నిల్వ ఉంచే ట్యాంకర్ నిర్మాణాన్ని 8 ఎకరాలలో కడుతున్న విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. రూ.2.30 కోట్లతో ఊట కొండ చెరువును అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇంత వరకూ 75 ఏళ్ల స్వాతంత్ర్య దేశంలో రహదారి లేని చోట్ల కూడా డోన్ లో కొత్త రోడ్లు అందుబాటులోకి వచ్చాయని ఆయన అన్నారు. అనంతరం వైసిపి పార్టీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సభలో మంత్రి సమక్షంలో టిడిపి పార్టీ నుండి దాదాపు 300 కుటుంబాలువైసీపీ పార్టీలో చేరారు. రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ప్యాపిలీ వ్యవసాయ సలహాదారు మెట్టు వెంకటేశ్వరరెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మనె. రాజ నారాయణమూర్తి,మాజీ జెడ్పీటీసీ దిలీప్ చక్రవర్తి, బో రెడ్డి. పుల్లారెడ్డి, సైటీ అధ్యక్షులు బో రెడ్డి. రాము, ఉప సర్పంచు భువనేశ్వర్ రెడ్డి, వైసిపి పార్టీ నాయకులు రాజ మురళి, హల్లుల మస్తాన,వెంకటేష,ఊటకొండ వైసీపీ నాయకులు మద్దయ్య, రామకృష్ణారెడ్డి, ప్యాపిలీ ఎంపీడీవో ఫజుల్ రహమాన్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మాకు రక్షణ కల్పించండి

విశాలాంధ్ర - నందికొట్కూరు : మా కుటుంబానికి ప్రాణహాని ఉందని మా

స్థలాన్ని గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన నాయకులు, అగ్రవర్ణ పెద్దలు అక్రమించుకోవాలని కుట్రలు చేస్తున్నారని వారి నుంచి మాకు రక్షణ కల్పించాలని కోరుతూ జూపాడుబంగ్లా మండల కేంద్రానికి చెందిన మైనారిటీ మహిళా నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి కి స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. గత సోమవారం స్పందన కార్యక్రమంలో బాధిత మహిళా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసింది.శనివారం ఆమె నందికొట్కూరు లో విలేకరులతో మాట్లాడుతూ 16,వ తేదిన మా గ్రామస్తులైన 1) డి.పెద్ద మాభాష తండ్రి : చిన్న బాదుర్లు 2) డి. చాంద్ బాష - తండ్రి :డి. చిన్నబాదుర్లు 3) డి.వేవల దుబ్బన్న తండ్రి: పెద్ద బాదుర్లు 4) డి.నడిపి మౌలాలి తండ్రి : దస్తగిరి 5) తోట దస్తగిరి తండ్రి: చిన్న బాదుర్లు 6) మౌలాలి 7) నూర్జహాన్ భర్త: పెద్ద మాబాష 8) హుసేన్ భర్త: దస్తగిరి మరియు బాబు మీసేవ - 2లో జూపాడుబంగ్లా నందు పని చేయుచున్నాడు వీరు కాక మరికొందరు వీరి అనుచరులు తేది 18-06-2023న తెల్లవారుతుండగానే ఉదయం 8-00 గం.ల సమయములో దౌర్జన్యంగా మా ఇంటిలోనికి ప్రవేశించి నాఇంటిముందు కూర్చుని వున్న నన్ను, నాభర్తను, ప్రక్కనే కూర్చుని వున్న నా కుమార్తె రేష్మాను వారి ఇష్ట వచ్చినట్లు కొట్టి మమ్ములను గాయపరచడం జరిగింది. సదరు అనుకోని ఈ సంఘటన చూసి మేము నిర్ఘాంతపోయినాము మేము మా ఇంటి ముందు నిర్మించిన బాత్ రూము, లెట్రిన్ మెట్లను కూలదోసినారు. మేము ఎందుకు యిలా చేస్తున్నారని ప్రశ్నించే లోపుగా నన్ను బూతు మాటలతో వారి ఇష్టము వచ్చినట్లు తిట్టి నా భర్తను, నా కుమార్తెను నన్ను చంపుతామని బెదిరించడం జరిగిందన్నారు.. నా ఇంటిలో దౌర్జన్యంగా ప్రవేశించి ఇంటిలో వున్న సామాన్లు చిందర వందర చేసి మాకు భయ భ్రాంతులకు గురిచేసినారు. మేము నిర్మించిన లెట్రిను, బాత్రూము, మెట్లను మరియు మట్టూ నిర్మించుకున్న గోడ సుమారు పైకప్పులెవల్లో వున్నది కూలదోసి మాకు షుమారు రూ.1,50,000 లు నష్టము వాటిల్లిందని విషయంపై అదేరోజు ఉదయం 16-04-2023వ తేదిన జూపాడు బంగ్లా పోలీసులకు ఫిర్యాదుచేయగా వీరిపై ఎటువంటి చర్యతీసుకొనలేదు కేసు నమోదు చేయలేదు. కావున పై అధికారులైన తమరు పై జరిగిన సంఘటనలు గురించి విచారణ జరిపించి ఆడవారినైన నాపై, నాకుమార్తెపైన దౌర్జన్యం చేసి కొట్టి, తిట్టి, నన్ను నా భర్తను, కుమార్తెను కొట్టిన వ్యక్తులపై చర్యతీసుకొని నాకు న్యాయం చేయాలని నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందన లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

నిర్మాణాలు ప్రారంభిస్తే వసతులు కల్పిస్తాం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: గృహ నిర్మాణం పథకం కింద గృహాలు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణం పనులు ప్రారంభిస్తే కావలసిన మౌలిక వసతులు సమకూరుస్తామని తహశీల్దార్ రవికుమార్ తెలిపారు. శనివారం హౌసింగ్ డే పురస్కరించుకొని స్థానిక రైతు భరోసా కేంద్రంలో ఉయ్యాలవాడ జగనన్న లేఅవుట్ కాలనీలో ఎంపికైన 127 మంది లబ్ధిదారులకు గృహ నిర్మాణాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఇల్లు, స్థలం లేని పేదల కోసం కోట్లాది రూపాయలు వ్యయం చేసి ప్రభుత్వ స్థలం లేనిచోట ప్రైవేట్ వ్యక్తుల నుండి భూములు కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలు కేటాయిస్తోందన్నారు. అందులో భాగంగానే ఉయ్యాలవాడలో ప్రైవేట్ వ్యక్తులకు చెందిన భూములను కొనుగోలు చేసి లబ్ధిదారులకు పట్టాలు మంజూరు చేశామన్నారు. కాలనీలో అత్యవసర మౌలిక వసతుల్లో భాగంగా తాగునీరు, విద్యుత్, రహదారులు ఏర్పాటుకు సంబంధిత అధికారులతో మాట్లాడి వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ బుడ్డా చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. 20 మంది లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టేందుకు అధికారుల వద్ద తమ పేర్లు నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీకాంత్ రెడ్డి, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ షాదిక్ బాషా, వీఆర్వో రవి ప్రసాద్, పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీ అరికట్టాలి....ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-డోన్ : ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రి స్వామి జిల్లా ఉపాధ్యక్షుడు రంగరత్నం మండల ప్రధాన కార్యదర్శి రామ మోహన్ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు.శనివారం స్థానిక ఐటిఐ కళాశాల ప్రధాన రహదారిపై ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు సిద్ధార్థ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం ఏ విధంగా అర్థం చేసుకోవాలని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద వర్గాల విద్యార్థుల నుండి అత్యధిక బుక్స్ ఫీజులు వసూలు చేస్తూ వారి తల్లిదండ్రులను మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారన్నారు. ప్రభుత్వం ఫీజులు నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు ప్రభుత్వ చర్యలు కార్పొరేట్ విద్యా సంస్థలకు దాసోహంలా ఉన్నాయని వారు తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులను మభ్యపెట్టి వారి విద్యాసంస్థల్లో చేర్పించుకున్న తర్వాత ఫీజుల పేరుతో వాళ్లని ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేలుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధం కావాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు మనోజ్, శ్రీనివాసులు, రాముడు, పవన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - శిరివెళ్ళ : నంద్యాల జిల్లా పరిధిలోని ఆయా గ్రామాలలో గల జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలాజీ నాయక్ పిలుపునిచ్చారు.శిరివెళ్ల మండల కేంద్రంలోని ఆనకట్ట సమీపంలో జరుగుతున్న పనులను శనివారం ఆయన పరిశీలించారు. ప్రస్తుతం వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయని ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ శోకకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు టెక్నికల్ అసిస్టెంట్లకు,సిబ్బందికి సూచించారు.

వేసవి విజ్ఞాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి సెలవుల్లో భాగంగా విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. గ్రంథాలయ అధికారి అరుణ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరంను నిర్వహిస్తున్నారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, అలాగే సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు విద్యార్థులకు క్విజ్ పోటీలు, వైజ్ఞానిక సాంకేతిక అంశాలకు సంబంధించి ఉపాధ్యాయులచే బోధన , నీతి కథలు విద్యార్థులకు ప్రశ్న పోటీలు నిర్వహించడం జరుగుతోంది. గ్రంథాలయ అధికారి అరుణ మాట్లాడుతూ గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర - రుద్రవరం : గ్రామాలలో మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకుగాను ప్రత్యేక చర్యలు సిబ్బంది తీసుకొని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యశాలలోని పలు విభాగాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈయన వెంట జిల్లా మలేరియా అసిస్టెంట్ అధికారి వరప్రసాద్ రెడ్డి, స్థానిక వైద్యాధికారి ప్రసాదు, వైద్య సిబ్బంది ఉన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాయిదా

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మున్సిపాలిటీ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది. శనివారం కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నామని కమిషనర్ కౌన్సిలర్లకు తెలియజేసినప్పటికీ కౌన్సిల్ సభ్యులు హాజరు కాలేదు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి, కమిషనర్ రమేష్ బాబు, కౌన్సిలర్ హుస్సేన్ భాష తో పాటు తక్కువ మంది కౌన్సిలర్లు హాజరు కావడం జరిగింది. దీంతో సమావేశం నిర్వహించలేకపోతున్నామని కమిషనర్ తెలిపారు.

సంక్షేమ సారథులు వాలంటీర్లు

విశాలాంధ్ర - నందికొట్కూరు : ప్రజలకు సంక్షేమ పథకాలను స్వచ్ఛందంగా దగ్గరికి చేరుస్తున్నటువంటి సారథులే గ్రామ వాలంటీర్స్ అని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని జై కిసాన్ పార్క్ నందు కమిషనర్ కిషోర్ అధ్యక్షతన వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ సీఎం ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలను ప్రజలకు అందించడంలో వాలంటర్ల పాత్ర కీలకమని వారి సేవలను గుర్తించి సేవా మిత్ర, సేవరత్న, సేవ వజ్ర పురస్కారాలు అందించి వారిని గౌరవించే కార్యక్రమమే వందనం కార్యక్రమం అన్నారు.అనంతరం వాలెంటరులకు సన్మానం, పురష్కారాలు అందజేయడం జరిగింది. వైస్ చైర్మన్ ప్రశాంతి, కౌన్సిలర్లు రూపాదేవి, చింత లక్ష్మీదేవి, అబ్దుల్ రావు ఫ్, నాయుబ్, సురేష్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించుదాం

విశాలాంధ్ర - రుద్రవరం : నీటి, విద్యుత్ వినియోగాలను ప్రజలు పొదుపుగా వాడుకోవాలని అలాగే గ్రామాలలో ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు పూర్తిగా నిషేధించాలని చలమ రేంజి పెద్ద కంబలూరు ఫారెస్ట్ సెక్షన్ అధికారి శ్రీనివాసులు నాయుడు అన్నారు. శనివారం సిరివెళ్లమండలంలోని వీరారెడ్డి పల్లె గ్రామంలో చలమరేంజ్ అధికారి ఈశ్వరయ్య ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా బీట్ ఆఫీసర్ నాగప్ప తోకలిసి పర్యావరణ పరిరక్షణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు .గ్రామ ప్రజల సమక్షంలో “పర్యావరణ కొరకు జీవనశైలి”లో భాగంగా వారందరితో ప్రతిజ్ఞ చేయించి, ఇంటింటికి వెళ్లి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించాలని, ఇంటి ముందు ఉన్న నీటి కొళాయిల వద్ద నీటిని వృధా చేస్తూ నీటిని నిలువ చేయరాదని, పగటిపూట కరెంటును వృధా చేయరాదని , ఇంటింటికి కనీసం ఒక మొక్క ను పెంచి పర్యావరణాన్నిపరిరక్షించాలని ప్రజలకు సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య ప్రతాపం...

- చాగలమర్రిలో రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు
- అత్యధికంగా 43.5 డిగ్రీలు నమోదు

విశాలాంధ్ర - చాగలమర్రి: సూర్యుడి ప్రతాపానికి చాగలమర్రిలో వరుసగా రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణో గ్రతలు నమోదవుతున్నాయి. మండుతున్న ఎండల ధాటికి ఉదయం 9గంటలు దాటితే జనం బయటకు రాలేని పరిస్థితి. ఓ పక్క వడగాడ్పులు, మరో పక్క ఉక్కపోతతో జనం విలవిల్లాడుతున్నారు. ఈ ప్రాంతంలో మల్లె తోటలు అధికం. ప్రస్తుతం పూల దిగుబడి అధికంగా ఉంటుంది. ఎండ దెబ్బకు పూల కోతలకు రావడానికి కూలీలు జంకుతున్నారు. ఒక వేళ వచ్చినా వారు ఉదయం 11 గంటలకంతా ఇళ్లకు వెళ్లిపోతున్నారు. ఇక పని మధ్యలో రెండు సార్లు కూల్ డ్రింక్స్, మజ్జిగ, చల్లని నీరు అందజేయాల్సి వస్తుందని, లేకపోతే పనులకు రాలేమని చెబుతున్నారని రైతులు పేర్కొంటున్నారు.చాగలమర్రి: 39, 41, 43, 42, 43.5.. ఇవేమీ పరీక్షలోవచ్చిన ర్యాంకుల కాదు.. చాగలమర్రిలో వరుసగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు.సూర్య భగ వానుడి భగ భగలకు జనం బెంబేలెత్తిపోతున్నారు. మండుతున్న ఎండల కారణంగా ఉదయం 11 గంట లైతే చాలు రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతు న్నాయి. ఈ నెల 14 వ తేదీన 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అప్పటి నుంచి వరుసగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. 18వ తేదీన అత్యధికంగా 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, 19, 20 తేదీల్లో 42, 21, 22, 23 తేదీల్లో 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. గురువారం, శుక్రవారం 39 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. దీంతో ఉదయం 10.00 గంటలు దాటితే జనం బయటకు రాలేని పరి స్థితి. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు,తాపీ పని చేసేవారు, ఉపాధి హామీ కూలీలు ఎండలకు భయపడి పనులకు వెళ్లడం లేదు. ఒక వేళ వెళ్లినా ఉదయం 11 గంటల లోపే ఇళ్లకు చేరుకుంటు న్నారు. చాగలమర్రి ప్రాంతంలో ఎక్కువగా రైతులు మల్లె తోటల సాగు చేశారు. మల్లెపూల దిగుబడి వేస విలోనే ప్రారంభమవుతుంది. ప్రస్తుతం తోటల్లో పూలు విరగ్గాశాయి. మల్లెపూల కోతలకు కూలీలు రావడంలేదు. ఎండ వేడిమికి పనులు రాక పోవడం, వచ్చిన వారు అధికంగా కూలీ డిమాండ్ చేస్తున్నారు. అలాగే.. మధ్యలో కూలీలకు మజ్జిగ, శీతల పానీయాలు అందజేయాల్సి ఉంటుంది. ఇక గంట కోసారి చల్లని నీరు ఇవ్వాల్సి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. ఎండలు మండుతుండటంతో ఉక్కపోత వేధిస్తుంది. దీంతో ఇంట్లో ఉండలేక చెట్ల కింద,ఆలయాల్లోని అరుగులపై ప్రజలు సేదదీరుతున్నారు.

జాగ్రత్తగా ఉండాలి డాక్టర్ ఇమ్రాన్ మండల వైద్యాధికారి

ఈ వేసవిలో నమోదవుతున్న అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు డీహైడ్రేషన్ గురయ్యే అవకాశం ఉంది. నీరు చెమట రూపంలో అధికంగా ఆవిరై కళ్ళు తిరగటం, నీరసం, వాంతులు, విరేచనాలై తద్వారా శరీరంలో వేడి ఎక్కువై వడదెబ్బకు గురై, పరిస్థితి విషమించి ప్రాణాపాయం కలిగే ప్రమాదముంది. వడదెబ్బ నుంచి కాపాడు కునేందుకు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి. అత్యవసరమైతేనే ఎండలోకి వెళ్లరాదు. ఒక వేళ వెళ్లినా, ప్రతి అరగంటకొకసారి చల్లని మజ్జిగ, నీరు అధికంగా తీసుకోవాలి. ఉప్పు, కారం, మసాల పదార్థాలు తక్కువగా తీసుకోవాలి.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 28, మే 2023

కంటి జబ్బుల పై నిర్లక్ష్యం వద్దు

విశాలాంధ్ర- కర్నూల్ సిటీ: కంటి జబ్బులను నిర్లక్ష్యం చేయకుండా కంటి వైద్య నిపుణులను సంప్రదించాలని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ టెరిటరీ మేనేజర్ తుషార్ జగతాప్ సూచించారు.ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా శనివారం నగర శివారులోని భారత్ పెట్రోలియం లిమిటెడ్ రీజినల్ కార్యాలయంలో అక్కడ పని చేస్తున్న కార్మికులు ,డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్ సహకారంతో డాక్టర్ జయప్రకాశ్ పర్యవేక్షణలో సిబ్బందికి కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా భారత్ పెట్రోలియం కార్పొరేషన్ టెరిటరీ మేనేజర్ తుషార్ జగతాప్ మాట్లాడుతూ తరచూ కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకోవడం వల్ల ప్రాథమిక దశలోనే కంటి సమస్యలను గుర్తించవచ్చని తెలిపారు. లయన్స్ జిల్లా గవర్నర్ ప్రతినిధి లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యంగా వాహనాలను దూర ప్రాంతాలకు నడిపించే వాహన డ్రైవర్లు కంటి సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.కార్యక్రమంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ప్లాంట్ మేనేజర్ అరుణ్ కుమార్, వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఆప్తమాలజిస్ట్ తిరుపతమ్మ ,శేషు ,భారత్ గ్యాస్ సేల్స్ మేనేజర్ అనంతరావులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పత్తికొండ : రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను అధికారులందరూ సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సంబంధిత అధికారులకు సూచించారు.శనివారం పత్తికొండ మండలంలో ఈ నెల 30న సీఎం పర్యటిస్తున్న సందర్భంగా పత్తికొండలోని స్త్రీ శక్తి భవన్ నందు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మిక శాఖ మంత్రి మాట్లాడుతూ ఈ నెల 30 వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి 4 సంవత్సరాలు పూర్తవుతుందని, ఆ రోజు చాలా ముఖ్యమైన రోజు అని ప్రమాణ స్వీకారం చేసిన రోజు ప్రజలలో ఎంత అభిమానంతో ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరైనరో అదే రీతిలో ఇప్పుడు పత్తికొండ మండలంలో కూడ ప్రజలు హాజరు అవుతారని అందుకు పోలీస్ అధికారులు సహకరించాలన్నారు.మండలాలోని ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రిని చూడడానికి ఎంతో సంతోషంగా వస్తారని వారిని సభా ప్రాంగణంలోకి నేరుగా చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని సభా ప్రాంగణంలో పాల్గొనే ప్రజలకు త్రాగునీరు, మజ్జిగ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ ని అదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పని చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమైన కార్యక్రమం రైతు భరోసా కార్యక్రమం అని పేర్కొన్నారు. అధికారులందరూ వారికి కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గత నాలుగు రోజుల నుండి ప్రణాళిక రూపొందించుకొని తగిన ఏర్పాట్లు చేస్తున్నామని శనివారం సాయంత్రంలోపు ప్రిపరేటరీ పనులు పూర్తయితాయని కలెక్టర్ వివరించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున వస్తున్న ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రవాణా సదుపాయంతో పాటు ఇక్కడికి వచ్చాక సభ ప్రాంగణంలో త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, స్నాక్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎక్కడ కూడా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తదనంతరం హెలిప్యాడ్, బహిరంగ సభా ప్రాంగణాన్ని కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, పత్తికొండ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవి, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్, జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్, సెబ్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్, జాయింట్ కలెక్టర్ ఎస్.మౌర్య సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

జవహర్‌లాల్ నెహ్రూకు ఘన నివాళి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : భారతదేశ స్వతంత్ర సమరయోధులు తొలి ప్రధాని నవభారత నిర్మాత భారతరత్న పండిట్ జవహర్లాల్ నెహ్రూ 59 వర్ధంతి సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు చిత్రపటానికి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ చైర్మన్ ఎండి.నూర్ మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ దేశ ప్రగతి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి అభివృద్ధి బాటలో నడిపించిన తర్వాత ఆయనకే దక్కిందన్నారు. విద్య,వైద్యం, నీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని తెలియజేశారు. దేవిశెట్టి ప్రకాష్, తాయన్న,జయరాం,కలంధర్, లక్ష్మన్న, గురుస్వామి,మాణిక్యరాజు తదితరులున్నారు.

బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర- పెద్దకడబూరు : గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, ఈఓఆర్డి వెంకట రమణప్ప, ఐసీడీఎస్ సూపర్ వైజర్ శివ లింగమ్మ సూచించారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో ప్రభాకర్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో అభం శుభం తెలియని అమ్మాయిలకు పెళ్లిళ్లు చేసి పంపుతున్నారని, దీంతో అమ్మాయి అనేక అనర్థాలకు గురవుతుందని, చివరికి బాలింత వంటి రోగాల బారిన పడే అవకాశం ఉందని తెలిపారు. బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండేలా చూడాలని కోరారు.పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

జలకళ పథకంతో రైతుకు జీవకళ

విశాలాంధ్ర-కోసిగి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకం ద్వారా సన్నకారు రైతన్నలను దృష్టిలో ఉంచుకొని తమ సాగుభూమి లో వైయస్సార్ జలకళ పథకం ప్రతి సన్నకారు రైతన్నలను జీవకళగా నిలుస్తుందని మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు మురళీ మోహన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని సాతనూరు గ్రామానికి చెందిన సర్వే నంబర్ 388/ చెందిన కురువ అయ్యన్నకు వైఎస్సార్ జలకళ పథకం ద్వారా వ్యవసాయ బోరు ప్రారంభోత్సవ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుకు కనిష్టంగా హెక్టార్ లోపు, గరిష్ఠంగా ఐదు ఎకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్న సన్నకారు రైతులకు వైయస్సార్ జలకళ పథకం కింద ఉచితంగా బోర్ వేయించి,వ్యవసాయ కనెక్షన్ కింద అవసరమైన మోటారుతో సహా బిగించి ఇవ్వడం జరుగుతుందని, వైయస్సార్ జలకళ పథకం కోసం సంబంధిత గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా సచివాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. శేషప్ప,వడ్డే చంద్రశేఖర్,దేవపుత్ర,రామన్న,చిన్న అయ్యన్న,కాశీం బాషా, ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ భవనం రాష్ట్రపతిచే ప్రారంభించాలి

విశాలాంధ్ర-ఆదోనిటౌన్: ఈనెల 28న పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచే ప్రారంభించాలని ఎరుకలి సంఘం నాయకులు రవికుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఏపీ రోడ్డు మరియు భావనాల అతిథి గృహంలో ఎరుకలి కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్లమెంటు నూతన భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడన్ని గిరిజన, దళిత సంఘాలు ఖండిస్తున్నట్లు తెలిపారు.ఇది అత్యున్నత రాజ్యాంగ పదవిని అవమానించడమేనని ఆయన వ్యాఖ్యానించారు. పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రారంభించే హక్కు ఒక్క రాష్ట్రపతికి మాత్రమే ఉంటుందన్న విషయాన్ని ప్రధాని గమనించాలన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నియంత వైఖరితో పాలన సాగిస్తుందని ఘాటుగా విమర్శించారు. బిజెపి ప్రభుత్వం గిరిజనులకు అత్యున్నత స్థానాన్ని కల్పించిందని సంబరాలు చేసుకోవడం కాదు, రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచేత పార్లమెంట్ భావన ప్రారంభోత్సవం చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకలి సంఘం నాయకులు మారుతిరావు, హనుమేష్,రామకృష్ణ,సుంకన్న పాల్గొన్నారు.

శిశువుకు మూత్రపిండాల సమస్య

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : సాధారణంగా మూత్రపిండాల సమస్య

అంటే పెద్దవారికి మాత్రమే వస్తుందని అనుకుంటాం. కానీ, కర్నూలు జిల్లా ఆత్మకూరుకు చెందిన 8 రోజుల వయసున్న శిశువుకు మూత్రపిండాలు పాడవ్వడంతో కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి తీసుకురాగా, అత్యంత జాగ్రత్తగా డయాలసిస్ చేసి ఆరోగ్యాన్ని కాపాడారు. వివరాలను ఆస్పత్రికి చెందిన నియోనాటాలజిస్టులు డాక్టర్ హెచ్.ఎ. నవీద్, డాక్టర్ భరత్‌రెడ్డి, డాక్టర్ ఎస్.భారతి వివరించారు."షబ్బీర్ హుస్సేన్, అబు సలేహా దంపతులకు పుట్టిన 8 రోజుల శిశువు పాలు సరిగా తాగకపోవడం, బరువు తగ్గిపోవడం లాంటి సమస్యలు ఉండటంతో కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. శిశువును నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చేర్చారు. రక్తపరీక్షలు చేస్తే.. తీవ్రమైన డీహైడ్రేషన్ కారణంగా మూత్రపిండాలు పాడైనట్లు తేలింది. మూర్ఛ కూడా వస్తుండటంతో వెంటనే వెంటిలేటర్ మీద పెట్టాల్సి వచ్చింది. పరీక్షలు చేయగా శిశువు క్రియాటినైన్ స్థాయి 16 ఎంజీ/డీఎల్ ఉంది. సాధారణంగా ఇది కేవలం 0.2 నుంచి 0.9 మధ్య మాత్రమే ఉండాలి. ఈ సమస్య కారణంగా శిశువుకు మూత్రం కూడా రావట్లేదు. మూత్రపిండాల వైద్య నిపుణులు డాక్టర్ అనంత్ నేతృత్వంలో శిశువుకు పెరిటోనియల్ డయాలసిస్ మొదలుపెట్టారు.5 రోజుల పాటు ఇలా డయాలసిస్ చేసిన తర్వాత మూత్రపిండాల పరిస్థితి క్రమంగా మెరుగుపడింది. వెంటిలేటర్ తొలగించిన తర్వాత పాలు తాగడం కూడా మొదలైంది. 21 రోజుల పాటు ఎన్ఐసీయూలో చికిత్స చేసిన తర్వాత, శిశువుకు తల్లిపాలు పట్టించి డిశ్చార్జి చేశాం. ఈ చికిత్స మొత్తం వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో పూర్తి ఉచితంగా చేయడం మరో విశేషం" అని వైద్యులు తెలిపారు.

వాహనదారులు ట్రాఫిక్‌రూల్స్ పాటించాలి

విశాలాంధ్ర-దేవనకొండ : వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్సై భూపాలుడు అన్నారు.వాహన దారులు ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపకుడదని ప్రజలు ,రోడ్డుపైన వెళ్ళే వారికి ఇబ్బందులు కలగకుండా ఉండేలా తమ వాహనాలను నిలపాలన్నారు.చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకుడదని, పరిమితికి మించి వాహనంలో ప్రయాణికులను ఎక్కించుకోరాదని ,మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం నేరమన్నారు.చట్ట వ్యతిరేకంగా వాహనాలను నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలి

విశాలాంధ్ర-కోసిగి : బడిబయట పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం నమోదు లక్ష్యంగా ప్రతి అధికారి పనిచేసి విద్యార్థులను గుర్తించి బడిలో చేర్పించాలని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్.కె. వేణుగోపాల్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జిల్లాలో అక్షరాస్యత శాతం తక్కువగా ఉన్న కోసిగిలో బడి బయటి పిల్లలను అందరిని బడిలో చేర్చే ఉద్దేశ్యంతో విద్యార్థులతో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నాడు నేడు, అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, విద్యాదీవెన వంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. బడి బయటి పిల్లలకు సంబంధించిన సమగ్ర సర్వేను నిర్వహించామని, సర్వే పూర్తి ఫలితాలను కలెక్టర్ కు సమర్పించడం జరుగుతుందన్నారు. తదుపరి వారందరిని బడులలో చేర్చేందుకు కలెక్టర్ మార్గదర్శకత్వం క్రింద ప్రణాళికలు రచించి అమలు చేస్తామన్నారు.ముఖ్యంగా పదవతరగతి,ఇంటర్, ఫెయిల్ అయిన విద్యార్థులు ఎక్కువగా డ్రాప్ అవుట్ లుగా ఉన్నారని వారిని బడులలోకి తిరిగి తీసురావడానికి ఈ విద్యాసంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం వినూత్న పద్ధతులను అనుసరించబోతున్నదని , నైపుణ్యాల శిక్షణను ఇవ్వదలచిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ మొయినుద్దీన్,ప్లానింగ్ కోఆర్డినేటర్ మారుతి, జీసిడివో సునీత , వెలుగు ఏపీఎం సత్యమ్మ , కేజీబీవీ ప్రిన్సిపల్ పుష్పలత,సీఆర్పీలు యోహాన్, హుస్సేని, అనంతరామ్ మరియు, ఎం ఐ ఎస్ వీరారెడ్డి,డిటిపి.నరేంద్ర , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశాన్ని బహిష్కరించిన ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర - హొళగుంద : మండల సర్వసభ్య సమావేశాన్ని ప్రజాప్రతినిధులు బహిష్కరించిన సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ తంబాకు నూర్జహాన్ బి అధ్యక్షతనలో జరిగింది.సమావేశాన్ని ఉద్దేశించి ఎండిఓ దాసనాయక్ సభ్యులకు వివరించి శాఖ పరంగా సభ్యులకు వివరించాలని ఆదేశించారు.పీఓపిఆర్డి చంద్రమౌళీశ్వర గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా గ్రామపంచాయతీ కార్యదర్శులు సర్పంచులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామాల్లో అక్రమ కట్టడాల సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని సర్పంచులు అధికారులు సమన్వయంతో గ్రామంలోనే పరిష్కరించుకోవాలని కోరారు త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నందున సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు .ఎంపిటిసి సభ్యుడు మల్లికార్జున మాట్లాడుతూ మండల కేంద్రానికి ఆదోని నుండి రోడ్డు అధ్వాన్నంగా గుంతల మయంగా ఉన్నందున బస్సులు తిరగక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. రోడ్డు మరమ్మతు చేయాలంటూ ఎన్నోసార్లు అధికారులకు విజ్ఞప్తి చేసుకున్న ఫలితం లేకుండా పోయిందని వాపోయారు .సమావేశానికి సంబంధిత అధికారులు గైర్హాజరైతే సమస్యలు ఎవరికి చెప్పుకోవాలంటే ప్రజా ప్రతినిధులు అధికారులపై ఆగ్రహించారు .ఆర్ అండ్ బి అధికారులు ఇతర శాఖ అధికారులు హాజరు కాకపోవడం పట్ల ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు మండల కోఆప్షన్ సభ్యులు సమావేశాన్ని బాయికాట్ చేసి నిరసన తెలిపారు . పత్తికొండలో సీఎం సభ ఉన్నందున ఆర్ అండ్ వ్యాధికారులు సమావేశానికి రాలేకపోయారని సమాధానం ఇచ్చారు .బస్సులు లేక ప్రజలు అధికారులు విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఫోన్ ద్వారా డిపో మేనేజర్ కు ఫిర్యాదు చేశారు .వెంటనే బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైద్యాధికారులు ఆసుపత్రికి సకాలంలో విధులకు హాజరై ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు .ప్రజా సమస్యలను సమావేశంలో చర్చించి సభ్యుల ఆమోదంతో తీర్మానించామని అన్నారు . సమావేశంలో ఏఈలు సోమప్ప ఆదినారాయణ ఈశ్వర్ మనోహర్ చంద్రమౌళీశ్వర గౌడ్ వైద్యాధికారి రాధా డిటి దీప వెటర్నరీ డాక్టర్ సోమశేఖర్ గౌడ్ ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు మండల సభ్యులు గ్రామ కార్యదర్శులు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కఠోర సాధనతో లక్ష్యం సాధించవచ్చు

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : విద్యార్థులు కఠోర సాధన చేయడం ద్వారా ఎంతటి లక్ష్యాలనైనా సాధించవచ్చునని ఐఆర్ఎస్ తెలంగాణా అధికారి బి.యాదగిరి అన్నారు. కర్నూల్ నగరంలోని స్థానిక రెవెన్యూ కాలనీలో గల సాయి సుబ్బయ్య రవీంద్ర హై స్కూల్ లో జరుగుతున్న పినాక ఉచిత శిక్షణా తరగతులకు ఆయన హాజరయ్యారు. విద్యార్థిని విద్యార్థులకు లైఫ్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్,గ్రూప్స్, సివిల్స్ కు సంబంధించిన గైడెన్స్ కోర్స్ ను రెండు రోజుల శిక్షణ తరగతులలో ఆయన పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమలోని విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దాలన్న ఆలోచనతో పది సంవత్సరాల క్రితం పినాక సంస్థను స్థాపించామన్నారు. ఈ సంస్థ ద్వారా రాయలసీమ వ్యాప్తంగా పది సెంటర్లలో ఒక్కో సెంటర్లో వంద మంది విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్స్ స్కిల్స్,పర్సనాలిటీ డెవలప్మెంట్,గ్రూప్స్,సివిల్స్ గైడెన్స్ కు సంబంధించిన ఉచిత శిక్షణ తరగతులను ఏర్పాటు చేశామని ఇది ప్రతి సంవత్సరం వేసవిలో 21రోజులపాటు జరుగుతాయని దీని ద్వారా ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులు విద్య నైపుణ్యాలను మెరుగుపరచుకొని గొప్ప గొప్ప స్థాయిలలో ఉద్యోగాలు చేస్తున్నారని భవిష్యత్తులో పినాక విద్యార్థిని విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ లాంటి స్థాయిలను అందుకోవాలని అందుకోసం తామంతా నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు,పినాక కర్నూల్ సెంటర్ కోర్సు డైరెక్టర్ రవికుమార్, అధ్యాపకులు సునీత రోజ్,జోసఫ్ నోయల్,యశోద,అశోక్,మదాసికురువ సుంకన్న,ఎర్రకోట మల్లప్ప, నందిని,సుమిత్ర,రవి ప్రకాష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలకు భర్త భలి

విశాలాంధ్ర-దేవనకొండ : తొందరపాటు నిర్ణయాలతో బంగారం లాంటి జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారు.అవేశ నిర్ణయాలు తమ మాటే నెగ్గాలనే పంథం చివరికి మనిషిని కోల్పోయాక పడే వేధనతో జీవితాలను సుడిగుండాల చిక్కులల్లోకి నెట్టుకొంటున్నారు. భార్య భర్తల మధ్య వివాదం చిలికి చిలికి భర్త మరణానికి కారణమైంది. దేవనకొండ గ్రామానికి చెందిన పింజరి. షేక్షావలి(33) అనే యువకుడు గురువారం రోజున క్రిమిసంహారక మందు సేవించడం జరిగింది.కర్నూలులో ఆస్పత్రిలో కోలుకోలేక శుక్రవారం రాత్రి మృతి చెందాడు.గత నెల 5వ తేదిన భార్య ఫాతిమా భర్తతో పాటు వారి బంధువులపైన ఏడుగురిపై దేవనకొండ పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టింది.దింతో భర్త అవమానంగా బావించి భార్య వల్ల కుటుంబ పరువు పొయిందని బందువులు కుడా అవమానం పొందడంతో తట్టుకోలేక లెటర్ రాసి పురుగుల మందు సేవించి ఆత్మహత్య పాల్పడ్డాడు.షేక్షావలి మృతితో నలుగురు కుతూర్లు ఆనాథలైన్నారు.

వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

విశాలాంధ్ర - పత్తికొండ : వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ నాలుగు సంవత్సరాల పరిపాలన కాలంలో పత్తికొండ నియోజకవర్గం లో ఒక్క అభివృద్ధి పనులను కూడా చేపట్టలేదని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా పత్తికొండ నియోజకవర్గ ప్రజలకు, రైతులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. ఈనెల 30న సీఎం పత్తికొండకు వస్తున్న సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడే విధంగా ఈ ప్రాంత రైతులకు సాగు, త్రాగునీరు అందించి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జనసేన నాయకులు ఇస్మాయిల్, నూరు భాష, ధనుంజయ, వీరేష్, శేఖర్, పాల్గొన్నారు.

వాలంటీర్ మహేష్ ను సత్కరించిన సర్పంచ్

విశాలాంధ్ర - మద్దికేర : మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయం పరిధిలో వాలంటరీ మహేష్ కు కేటాయించిన 50

గృహాలు కు ప్రభుత్వ పథకాలను చురుగ్గా అందజేసినందుకుగాను మండల అధికారులు గ్రామ సర్పంచ్ బురుజుల విజయుడు. వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి. పంచాయతీ కార్యదర్శి సంజప్ప. వైసిపి నాయకులు ఆధ్వర్యంలో వాలంటరీ గద్దల మహేష్ ను గ్రామ సచివాలయంలో శాలబాపూల మాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాలంటరీ మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందజేసినందుకు గాను మండల అధికారులు గ్రామ వైసిపి నాయకులు ప్రజాప్రతినిధులు సర్వతో నాకు ఉత్తమ వాలంటరీగా సేవారట అవార్డు పత్రాలను నగదు రూ 20వేలు ను అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని రాబోయే రోజుల్లో కూడా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు తప్పకుండా క్రమం తప్పకుండా అందజేస్తూ నావిధుల పట్ల ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తానని వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఇంటి వద్దకే ప్రభుత్వం పథకాలను అందజేస్తుందని అన్నారు. సచివాలయ సిబ్బంది మనోజ్,భాను, వాలంటీర్లు మల్లి, ఈరమ్మ,పాల్గొన్నారు.

మహానాడుకు తరలి వెళ్లిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - కర్నూల్ వైద్యశాల : తెలుగుదేశం పార్టీ మహానాడుకు కర్నూల్ నుండి ద్వితీశ్రేణి నాయకులు కొంతమంది కార్యకర్తలు , అభిమానులు ఈరోజు రాజమహేంద్రవరమునకు చేరుకున్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధ్యాల నాగేంద్ర విశాలాంధ్ర విలేకరి తో ఫోన్లో మాట్లాడుతూ మా పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలకు పాల్గొనడం మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. మా పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇక్కడికి వచ్చిన ప్రతి కార్యకర్త ఎంతో క్రమశిక్షణతో మెలుగుతూ తమ వంతు పాత్రగా శత పురుషుడు నందమూరి తారక రామారావు ఉత్సవాలను జయప్రదం చేయడానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. గోదావరి జిల్లాలో ఉన్నటువంటి కార్యకర్తలు ప్రజలతో ముచ్చటించగా దాదాపుగా నెల రోజుల నుండి ఓ పండగ వాతావరణంలా ఈ ఉత్సవం జరుగుతుందని, ఇంత పెద్ద ఎత్తున యుగపురుషుడు నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు జరగడం మాకు చాలా ఆనందదాయకమని మాతో అన్నారు. పోతురాజు రవికుమార్, బషీర్ అహ్మద్, మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

పత్తికొండ: ఈనెల 27,28, తేదీలలో రాజమండ్రిలో జరిగే మహానాడుకు పత్తికొండ తెలుగుదేశం పార్టీ శ్రేణులు శనివారం తరలి వెళ్లడం జరిగింది. మహానాడుకు వెళ్లే బస్సును తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెచప్పుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా రాజమండ్రిలో తలపెట్టిన మహానాడు కార్యక్రమానికి పత్తికొండ నుండి అధిక సంఖ్యలో తెలుగుదేశం కార్యకర్తలు తరలి వెళ్లడం జరిగిందన్నారు. వైసీపీ నాలుగు సంవత్సరాల పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో వైసీపీని ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని,తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

వెల్దుర్తి : రాజమండ్రిలో జరిగే మహానాడు బహిరంగ సభకు మండల టిడిపి అధ్యక్షులు బలరాం గౌడ్ ,శివశంకర్ రెడ్డి, బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు ,చిన్న గోపాల్ గౌడ్ ,సుధాకర్ గౌడ్, లద్వారంలో క్రిష్ణగిరి వెల్దుర్తి టిడిపి నాయకులు క్రిష్ణగిరి మండలానికి చెందిన తిరుమల్ రెడ్డి, కటారి కొండ పెద్దయ్య గౌడ్ ,ఎరుకల చెరువు రాజు, చెరుకులపాడు కాసిం, లక్ష్మం పల్లె ,గిరి నాథ్ ,గోవర్ధనగిరి, కృష్ణాపురం, కలగొట్ల ,మాదాపురం, వెంకటాపురం, వెల్దుర్తి,కిష్టగిరి, టిడిపి నాయకులు కార్యకర్తలు బయలుదేరారు.

క్రిష్ణగిరి : రాజమండ్రిలో జరిగే మహానాడు కార్యక్రమానికి క్రిష్ణగిరి మండల టిడిపి నాయకులు తరలి వెళ్ళినట్టు టిడిపి జిల్లా కార్యవర్గ సభ్యులు నబి సాహెబ్ శుక్రవారం చరవాణి ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో టిడిపి ఏ విధంగా ప్రభావితం చేయాలన్న ఉద్దేశంతో మహానాడు కార్యక్రమాన్ని పెట్టారన్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా టిడిపికి భారీ ఎత్తున స్వాగతం పలుకుతూ ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. నారా చంద్రబాబు తనయుడు నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రకు జనసంచారం పోటీచుతున్నారన్నారు. పార్టీని ఏ విధంగా బలోపేతం చేయాలి ఎన్నికల్లో ఎలా టిడిపి గ్రాఫ్ పెరగాలని విషయాలపై చర్చ జరుగుతుందన్నారు. మహానాడులో తెలియజేసిన విషయాలను మండలంలో ఉన్న టిడిపి నాయకులకు కార్యకర్తలకు సమావేశం ఏర్పాటు చేసి టిడిపి సిద్ధాంతాలను చరవేస్తామని ఆయన తెలిపారు. ఈ మహానాడుకు రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున నాయకులు, అభిమానులు కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మర్రి శ్రీరాములు, న్యాయవాది రఫీ సాహెబ్ ,రామకృష్ణాపురం దామోదర్ నాయుడు తదితరులు ఉన్నారు.

మహానాడు విజయవంతం కావాలని దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడు కార్యక్రమం విజయవంతం కావాలని నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు, టీడీపీ సీనియర్ నాయకులు మద్దికేర రామకృష్ణ ఆధ్వర్యంలో అనాథలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం పట్టణంలోని ఎన్టీ రామారావు విగ్రహం ముందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత ఎన్టీ రామారావు పేద బడుగు బలహీన వర్గాలు, పెట్టుబడిదారీ పెత్తందారుల అనచివేతకు గురవుతున్నారని తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే అధికారాన్ని పొందిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. మూడు పూటలు కడపార తినలేని కాలంలో రెండు రూపాయలకే సర్కార్ బియ్యాన్ని అందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని కొనియాడారు. దేశంలోని పలు రాష్ట్రాల అభివృద్ధి వైపు దూసుకుపోతుంటే ఆంధ్ర రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనతో అభివృద్ధికి గ్రహణం పట్టిందని, రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల్లో కురుస్తూ భవిష్యత్ తరానికి కరువును మిగిల్చే ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని వైసిపి ప్రభుత్వం ఖూనీ చేస్తూ, కోర్టులిస్తున్న తీర్పుని ఆచరించకుండా నియంత వైఖరితో పాలన సాగుతుందని వ్యాఖ్యానించారు. నవరత్నాలు తెచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రజలను మోసాలకు గురిచేస్తుందని ఘాటుగా విమర్శించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అనుభవజ్ఞుడైన నారా చంద్రబాబు నాయుడుని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని, మరోసారి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మురళి,మైనార్టీ నాయకులు ఎండి.హుస్సేన్,సాదిక్ వలి, బద్రి స్వామి,వెంకట రాముడు తదితరులు ఉన్నారు.